వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 06 ఆగష్టు 2024

## కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**రాయచోటి, ఆగస్టు 5, ప్రభాతవార్త:**



అమరావతిలోని సచివాలయంలో సోమవారం రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సులో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, సీసీఎల్ఏ జి.జయలక్ష్మీ, పలువురు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, శాఖాధిపతులు, జిల్లా కలెక్టర్లు సదస్సు చారిత్రకం కావాలి. రాష్ట్ర ప్రభుత్వ పనితీరు, ప్రతిష్టను ఇనుమడించేలా అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్లకు సీఎం దిశా నిర్దేశం చేశారు.

## అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే వరద సమీక్ష

**ప్రొద్దుటూరు, ఆగస్టు 05, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా పట్టణంలోని ప్రధాన మురికికాలువల పూడికతీత పనులను ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య,, ఇంజనీర్ అధికారులను ఎమ్మెల్యే వరద ఆదేశించారు. పట్టణంలో అక్రమ కట్టడాలు, పలు అభివృద్ధి పనులపై కమీషనర్ మరియు ఇంజనీర్ అధికారులతో సమీక్షించారు. కొర్రపాడు రోడ్డులోని మున్సిపాలిటి పెట్రోల్ బంక్ ప్రక్కన నిరూపయోగంగా ఉన్న స్థలాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలని ఆలోచించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇంటి పన్నులు, జనన, మరణ ధృవీకరణ పత్రాల కోసం వచ్చే ప్రజల నుండి లంచాలుగా ఎలాంటి డబ్బును తీసుకోకూడదని ఎమ్మెల్యే వరద హెచ్చరించారు.

# పంట నమోదుతోనే రైతులకు ప్రయోజనం







**ప్రొద్దుటూరు, ఆగస్టు 05, ప్రభాతవార్త:**

ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగుచేసే ప్రతీ రైతు పంట నమోదు చేసుకుంటేనే ప్రయోజనం చేకూరుతుందని సహాయ వ్యవసాయ సంచాలకులు సురేష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉప్పరపల్లె గ్రామంలో పంట నమోదు ప్రక్రియ పర్యవేక్షణలో ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వలన పంటకు నష్టం వాటిల్లినప్పుడు రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సాయమందిస్తుందన్నారు. అయితే ఈ ప్రయోజనాలు పొందేందుకు రైతులు తమ సాగు చేసిన పంటల నమోదు కార్యక్రమాన్ని స్వయంగా చేపించుకోవాలన్నారు. పంట బాగా పండినప్పుడు కూడ గిట్టుబాటు ధర కల్పించే క్రమంలో భాగంగా ప్రభుత్వ రంగ సంస్థలు ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నారన్నారు. ఈ కేంద్రాల ద్వారా రైతులు తమ పంట దిగుబడులను అమ్ముకోవాలన్నప్పటికి ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరి అవుతుందన్నారు. పంట నమోదు విశయలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని విఏఏ, విఆర్వోలు పంట నమోదు యాప్‌పై అవగాహణ కలిగి ఉండాలన్నారు. పంట నమోదు సమయంలో వీఆర్వోలు రికార్డ్ తప్పనిసరిగా తీసుకెళ్లాలని, ప్రతీ రైతుకు పంట ధృవీకరణ పత్రం అందించాలన్నారు. పంట వేసిన రైతులకు మాత్రమే పంట నమోదు చేయాలన్నారు. పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే పంట భీమా, పంట నష్ట పరిహారం కానీ దక్కుతుంది కాబట్టి రైతులు కూడ దీనికి సహకరించాలన్నారు. పంట వేసిన వెంటనే సంబంధిత రైతు సేవ కేంద్రంకి పొలం పాస్‌బుక్, కౌలు దారుడు అయితే కౌలు కార్డు మరియు ఆధార్ కార్డ్, మొబైల్ తీసుకెళ్లి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శివశంకర్ రెడ్డి, విఏఏ హరింద్ర, విఆర్వో జహరుద్దీన్ మరియు రైతులు పాల్గొన్నారు.

### రాయితీలో సూక్ష్మ, సేద పరికరాలు

2024-25ఆర్థిక సంవత్సరానికి బిందు మరియు తుంపర్ల సేద పరికరాలు సరఫరాకు రైతులు సోమవారం అనగా 05.08.2024 నుండి సంబంధిత రైతు సేవ కేంద్రంలో ధరఖాస్తు చేసుకోవచ్చని సహాయ వ్యవసాయ సంచాలకులు సురేష్ రెడ్డి తెలిపారు. ధరఖాస్తు చేసుకొనుటకు రైతులు 1-బి, ఫీల్డ్ మ్యాప్, ఆధార్, బ్యాంక్ పాస్‌బుక్ నఖలు మరియు చెక్ బంధి తీసుకెళ్లాల్సి ఉంటుందన్నారు. తర్వాత కంపెనీ ప్రతినిధులు ప్రాధమిక సర్వే చేసి డ్రిప్ డిజైన్ వేసి మొత్తం అమౌంట్, రాయితీ వివరాలు రైతుకి వివరిస్తారన్నారు. రైతు వాటా అమౌంట్‌ని రైతు చెల్లించిన వెంటనే జిల్లా కలెక్టర్ వారి పరిపాలన అనుమతితో డ్రిప్ పరికరాలని అమర్చడం జరుగుతుందని వివరించారు. ఈ సంధర్భంగా బిందు సేద్యం అనగా ఒక రకమైన సూక్ష్మ నీటి పారుదల వ్యవస్థ, ఇది నేల ఉపరితలం నుండి లేదా ఉపరితలం కింద కూడ పత్తిపెట్టిన మొక్కల వేరు వ్యవస్థకి నూరుగా నీటిని నెమ్మదిగా బిందువుల రూపంలో అందించడం ద్వారా మొక్కలకి నీరు మరియు పోషకాలు సమపాళ్లలో అందించి ఆదా చేస్తుందని తెలిపారు.

### బిందు సేద్యం వలన ప్రయోజనాలు

సాగునీరు వినియోగ సామర్ధ్యం ఎక్కువగా ఉండటం వలన తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంట సాగు చేపట్టవచ్చును మరియు కరెంట్ ఆదా చేయబడుతుందని, సాగు నీటిని మొక్క యొక్క వేరు వ్యవస్థకి నేరుగా బిందువల రూపంలో అందించుట వలన కలుపు సమస్య తక్కువగా ఉంటుందని తద్వారా కూలీ ఖర్చు తగ్గుతుందన్నారు. మొక్కకి కావాల్సిన నీరు, గాలి మరియు పోషకాలు ఎల్లప్పుడూ సమపాళ్లలో అందుట వలన మొక్క ఆరోగ్యకరంగా పెరిగి అధిక దిగుబడి ఇస్తుందని, డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో మొక్కకి కావాల్సిన ఎరువులు మరియు ఇతర పోషకాలని నీటితో పాటుగా నీరుగా అందించడం ద్వారా ఎరువుల సమర్ధ వినియోగం ఎరువుల ఆదా జరుగుతుందని తెలిపారు. బిందువుల రూపంలో సాగునీరు అందించుట వలన భూమిలో తేమ శాతం సమపాళ్లలో నిర్వహించుట వలన చీడ పీడల దాడిని కూడ అదుపులో వుంచవచ్చున్నారు. మలచింగ్ లాంటి ఆధునిక సాంకేతికతకి పంటల సాగులో వాడాలంటే డ్రిప్ ఇరిగేషన్ పద్ధతి తప్పనిసరన్నారు.

### బిందుసేద్యం-రాయితీ వివరాలు

5ఎకరాల లోపు భూమి ఉన్న సన్నకారు, చిన్న కారు రైతులకి 90 శాతం రాయితీతో గరిష్టంగా రూ.2.18లక్షల వరకు బిందు సేద్య పరికరాలు అమర్చుకోవచ్చునని, 5-10 ఎకరాల మధ్య భూమి కలిగిన పెద్ద రైతులు 70శాతం రాయితీతో గరిష్టంగా రూ.3.46 లక్షల వరకు బిందు సేద్య పరికరాలు, తుంపర్ల(స్ప్రింకర్సు) సేద పరికరాలు 45-55శాతం రాయితీపై అందించబడతాయని వివరించారు.

## బాధ్యతాయుతంగా ప్రజల సమస్యలను పరిష్కరించాలి

**- పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో వేగవంతంగా చర్యలు తీసుకోవాలి**



**రాయచోటి, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను బాధ్యతాయుతంగా పరిష్కరించాలని డీఆర్ఓ సత్యనారాయణరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్ఓతో పాటు కలెక్టరేట్ ఎస్డీసీ రామసుబ్బయ్య ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారుల నుంచి అందిన సమస్యలకు అత్యంత ప్రధాన్యత ఇవ్వాలి. ప్రజలు ఇచ్చిన అర్జీలోని అంశంపై దృష్టి పెట్టాలి. క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవాలను పరిశీలించి విచారణ చేసి పారదర్శకతతో నాణ్యతగా సమస్యలను పరిష్కరించాలి. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి వెళ్లకుండా నిర్ణీత కాల వ్యవధిలోపు నాణ్యతగా పరిష్కరించాలి. పెండింగ్ దరఖాస్తులు రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుంచి వారు అర్జీలను స్వీకరించారు. కేవీ పల్లి మండలం గాలివారిపల్లె గ్రామమజరా తిప్పన్నవారిపల్లెకు చెందిన రాజేంద్ర నాయుడు 4 సంవత్సరాల క్రితం ఉపాధి హామీ పథకం కింద టార్పాలిన్ పట్టల కోసం డబ్బులు చెల్లించాను. ఇంత వరకు నాకు పట్టలు మంజూరు చేయలేదు. వెంటనే టార్పాలిన్ పట్టలు మంజూరు చేయాల్సిందిగా డీఆర్వోకు అర్జీ సమర్పించారు. ఇలా పలువురు పలు రకాల సమస్యలపై డీఆర్వోకు అర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 22 ఎర్రచందనం దుంగలతో సహా కారు స్వాధీనం

**పీలేరు, ఆగస్టు 05 ప్రభాతవార్తః**



పీలేరు అటవీశాఖ నిఘా విభాగం బందం నిర్వహించిన దాడుల్లో రూ.15,50,000 విలువ చేసే 22 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు డీఎఫ్ఓ జేవి. సుబ్బారెడ్డి తెలిపారు. ఆదివారం తమ కార్యాలయానికి అందిన సమాచారం మేరకు తాను తమ సిబ్బందితో కలిసి చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరు నాలుగురోడ్ల కూడలిలో ఆదివారం రాత్రి 9గంటల నుంచి కాపుకాచి చూడగా 05వ తేదీ ఉదయం సుమారు 2.30గంటల సమయంలో నెంబరు లేని వాహనం గుర్తించారు. ఆవాహన చోదకుడు మాసిబ్బంది ఆపగా ఆపకుండా అత్యంత వేగంగా చిత్తూరు వైపుకు వెళ్లడంతో మేము సదరు వాహనాన్ని వెంబడించి బెంగుళూరు- తిరుపతి బైపాస్‌రోడ్డు చెర్లోపల్లె వద్ద కారును అదిగమించి ఆపగా సదరు కారును ఆపి సదరు కారుడ్రైవరు, అందులోని మరొక వ్యక్తి సమీపంలోని మామిడితోట లోనికి పారిపోయారు. మేము వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా చీకటిలో పారిపోయారు. వాహనంను పరిశీలించగా అందులో 22 ఎర్రచందనం దుంగలు, 349 కేజీలు ఉన్నవి సదరు కారుతో సహా ఎర్రచందనం దుంగలు విలువ సుమారు రూ.15,50,000లుగా మతింపు వేయడం జరిగింది. దీనిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు. ఈదాడిలో జేవి.సుబ్బారెడ్డి, సంచారదళ నిఘా విభాగం వెంకటరమణ, ఎఫ్ఆర్ఓ, ఎఫ్ఎస్‌పీ ప్రతాప్, వాచర్లు నాగేంద్రబాబు, వెంకటేష్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ రమాదేవి సహిత

# శ్రీ సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ట

**బద్వేలు అర్బన్, ఆగస్టు 5 ప్రభాతవార్త :**



బద్వేలు మున్సిపాలిటీ పరిధి నెల్లూరు రోడ్డు, గౌరి శంకర్‌నగర్‌లో ఇటీవల బ్రాహ్మణ సంఘం కమిటి సభ్యుల సహకారంతో నిర్మాణం చేపట్టిన శ్రీ రమాదేవి సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ ఆదిశంకరాచార్య సహిత, శ్రీ గాయత్రిదేవి, శ్రీ ఆదిత్య అంబిక, విఘ్నగణనాథ సహిత ఉమామహేశ్వర స్వామి, శ్రీ ఆదిత్యాది నవగ్రహ, గరుత్మంత ధ్వజ మరియు ఉత్సవ మూర్తుల సంప్రోక్షణ చల ప్రతిష్ట, శిఖర కలశ ప్రతిష్ట మహాకుంభాబిషేక మహోత్సవాలు శ్రావణమాసం సోమవారం నుంచి 9వ తేది వరకు అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దేవస్థాన అధ్యక్షులు చెప్పలి వెంకటేశ్వర్లు, బ్రాహ్మణ సంఘం కమిటి గౌరవాధ్యక్షులు ఎ.నాగరాజుశర్మ, హనుమంతరావు, రాజేశ్వరరావు, సీతారామశాస్త్రి, సత్యనారాయణ శర్మ, గౌరవసలహాదారులు రాయపెద్ది సుబ్బరామశర్మ, ప్రధాన కార్యదర్శి తంగి సత్యనారాయణశర్మ, కోశాధికారి బోయలకుంట్ల సుబ్బనరసయ్య, ఉపాధ్యక్షులు సింగనమల శివ ప్రసాదరావు, తీర్థాల నాగరాజశర్మ, హెచ్ఎల్. మదుసూధన రావు, ప్రభాకరశాస్త్రితో పాటు పలువురు కమిటి సభ్యులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా 5వ తేది సోమవారం ఉదయం గంగానయనం, గోపూజ,గణపతి పూజ, పుణ్యాహ వచనం, మాతృకాపూజ, ఆచార్యాది రుత్విగరణం, పంచగవ్యప్రాసనం, అఖండ దీపారాదాన, సర్వతో భద్ర మండలం, నవగ్రహ మంటపారాధన,చతుష్షష్టి, యోగినీ భైరవ ఆరాధన వంటి కార్యక్రమాలతో పాటు, దీక్షా హోమం, జలాదివాసంతోపాటు పలు రకాల పూజలు నిర్వహించారు. నూతన ఆలయాన్ని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.




## రాజంపేట మున్సిపల్ కార్యాలయంలో

# తెలుగు తమ్ముళ్ల వీరంగం

**- పోలిసుల రంగ ప్రవేశం - సబ్ కలెక్టర్ సీరియస్**

**రాజంపేట అర్బన్, ఆగస్టు 05, ప్రభాతవార్త:**

రాజంపేట మున్సిపల్ కార్యాలయంలో ఓ సమస్య నిమిత్తం కమీషనర్ వద్దకు వెల్లిన అధికార పార్టీ నేతలు వీరంగం సృష్టించారు. సమాధానం చెప్పాలని కమీషనర్‌ను దబాయించారు. తన పరిధిలో లేని అంశాన్ని తానే చేయమంటే ఎలా అని చెప్పడంతో కమీషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మున్సిపల్ కమీషనర్ రాంబాబు వెంటనే రాజంపేట అర్బన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు రంగ ప్రవేశం చేయడం జరిగిన విశయం రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నిదియా దేవి దృష్టికి వెల్లడంతో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెలితే రాజంపేట మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న కొందరిని గత కమీషనర్ తొలగించినట్లు తెలుస్తోంది. అందులో కొందరి పేర్లు ఇంకా ఆన్‌లైన్‌లోనే ఉన్నట్లు ఉన్నాయని రాజంపేట టీడీపీ గ్రామీణ అధ్యక్షుడు సుబ్బ నరసయ్య మరి కొందరు తెలుగు తమ్ముళ్లు మున్సిపల్ కమీషనర్‌ను కలిసేందుకు వెల్లారు. తొలగించిన వారి స్థానంలో తమ వారిని నియమించాలని కోరినట్లు తెలిసింది. కార్మికులను నియమించే అధికారం తనకు లేదని వినతిపత్రం ఇస్తే రాష్ట్ర మున్సిపల్ ఉన్నతాధికారులకు పంపుతానని మున్సిపల్ కమీషనర్ రాంబాబు చెప్పినట్లు తెలిసింది. ఈ సంధర్భంగా రాష్ట్ర స్థాయి అధికారులకు ఎందుకని మున్సిపల్ పరిధిలో మీరు అనుకుంటే చేయలేరా అంటూ నిలదీశారని తెలిసింది. ఈ సంధర్భంగా వాగ్వివాదం కూడ జరిగింది. ఒక దశలో కమీషనర్ బయటికి వచ్చేందుకు ప్రయత్నం కూడ చేసినట్లు తెలిసింది. అందుకు తెలుగుతమ్ముళ్లు అడ్డగించినట్లు సమాచారం. దీంతో అర్బన్ పోలీసులకు ఆయన సమాచారం అందించారు. ఓ ఎస్ఐ నేరుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. కమీషనర్ ఛాంబర్‌లో ఉన్న తలుపులు తట్టారు. అప్పటికే తలుపులు లాక్ చేసి ఉండటంతో గట్టిగా ఎస్ఐ శబ్దం చేశారని తెలిసింది. ఈ విశయం వెంటనే సబ్‌కలెక్టర్‌కు కొందరు అధికారులు సమాచారం అందించారు. సబ్ కలెక్టర్ నిదియా దేవి జోక్యం చేసుకొని కమీషనర్‌ను ఇబ్బంది పెట్టి విధులకు ఆటంకం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని రాజంపేట అర్బన్ సీఐ మద్దయ్య ఆచారిని ఆదేశించినట్లు తెలిసింది. దీంతో సీఐ ఆదేశాల మేరకు తెలుగు తమ్ముళ్లను అర్బన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ విశయం పార్టీ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజు దృష్టికి వెల్లడంతో వెంటనే ఆయన మున్సిపల్ కమీషనర్ రాంబాబు, అర్బన్ సీఐ మద్దయ్య ఆచారీలతో మాట్లాడి సమస్య సద్దుమణిగేఆలా చూడాలని సూచించినట్లు తెలిసింది. ఈ సంధర్భంగా సంఘటనకు సంబంధించి సబ్ కలెక్టర్ నిదియాదేవి పిలిపించి మరోసారి ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూడాలని తెలుగుతమ్ముళ్లకు సీరియస్‌గా చెప్పినట్లు తెలిసింది. దీంతో సమస్య సద్దుమణిగింది.

## ముర్రు పాలు బిడ్డకు సరైన పోషక ఆహారం

4లో

## ఏపీకి పూర్వ వైభవం తేవడానికి

# కలెక్టర్లు ఎక్కువ కృషి చేయాలి

**- సీఎం నారా చంద్రబాబునాయుడు**

**- జిల్లా అధికారులందరూ కార్యాచరణను రూపొందించుకోవాలి**

**- జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్**



**రాయచోటి, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

ఏపీకి పూర్వ వైభవం తేవడానికి కలెక్టర్లు ఎక్కువ కృషి చేయాలని సీఎం నారా చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు రాష్ట్ర సీఎం మరియు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో కలెక్టర్ల సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకం, అటవీ, మైనింగ్, నీటివనరులు, పరిశ్రమలు, చేనేత, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడి, ఇంధనం, రోడ్లుభవనాలు, విద్య, ఉపాధి తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మరియు అన్నిశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సంక్షోభాన్ని కలెక్టర్లందరూ ఒక అవకాశంగా తీసుకోవాలని ప్రభుత్వ విధానాల ద్వారా రాష్ట్ర మరియు జిల్లాల ఆదాయాన్ని పెంచాలన్నారు. ఈ కలెక్టర్ల సదస్సు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఉచిత ఇసుక పాలసీ హౌసింగ్‌ల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఏపీలోని యువతను దృష్టిలో ఉంచుకొని ఐటీ రంగంలో అవకాశాలు సృష్టించాలన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ సీఎం చేసిన దిశా నిర్దేశం మేరకు జిల్లా అధికారులందరూ కార్యాచరణను రూపొందించుకొని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రామ్ నగర్‌లో రోడ్డుపైనే డ్రైనేజి నీరు


**రాజంపేట అర్బన్, ఆగస్టు 05, ప్రభాతవార్త:**



రాజంపేట పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని రామ్ నగర్ నుండి ఎస్టీ కాలనీకి వెల్లే దారి మార్గంలో చర్చి దగ్గర ఉన్న రోడ్డు మఈద కొండమీద నివాసం ఉంటున్న ఇండ్ల నుండి వస్తున్న మురికినీరుతో పాటు వర్శపునీరు రోడ్డు మీదకు వచినచ నిల్వ ఉండడంతో దుర్గంధంగా మారింది. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో జనసేన పార్లమెంట్ ఇంచార్జ్ శ్రీనివాస దృష్టికి స్థానికులు తీసుకువెల్లారు. ఆయన వెంటనే స్పందించి సచివాలయంలో ఫిర్యాదు చేయమని సూచించారు. ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించలేదని జనసేన నేత యల్లటూరు శివరామరాజు, సమ్మెట శివప్రసాద్, జనసేన పటణ నాయకులు పత్తి నారాయణ అక్కడికే వెల్లి సమస్యలను తెలుసుకొన్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఈ సమస్యను గత ఎమ్మెల్యేతో పాటు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి ఫలితం మాత్రం శూన్యం అన్నారు. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించిం ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా అడుగులు ముందుకు వేయాలని వారు కోరారు. సమస్యను పరిష్కరించకపోతే స్థానికులతో కలిసి జనసేన మున్సిపాలిటి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. స్థానిక ప్రజలు గోగిగారి పూర్ణప్రసాద్, మలిశెట్టి మోహణకృష్ణ, సుదర్శన్, మోహన్‌కుమార్, బాలాజి, పుల్లయ్య, రోజా, లీలావతి, జ్యోతి, కృష్ణమ్మ, వాణి, మంజుల, జయమ్మ, సుకన్య పాల్గొన్నారు.

## మన్నూరు సీఐగా రామాంజనేయుడు బాధ్యతలు

**రాజంపేట అర్బన్, ఆగస్టు 05, ప్రభాతవార్త:**



రాజంపేట మండలం మన్నూరు స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా రామాంజనేయుడు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ రవీంద్ర ను బదిలీ చేస్తూ కర్నూల్ డీఐజి ఉత్తర్వులు జారీ చేశారు. కర్నూల్ వీఆర్‌లో ఉన్న బి.రామాంజనేయుడును నియమించారు. ఈ మేరకు ఆయన మన్నూరు సీఐగా బాధ్యతలుచేపట్టారు. మన్నూర్ స్టేషన్ పరిధిలో శాంతిని పరిరక్షించేందుకు నేరాలు జరగకుండా చూసేందుకు అంకితభావంతో విధులు నిర్వర్తించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఎర్రగుంట్ల సీఐగా బాధ్యతలు స్వీకరించిన నరేష్ బాబు



**యర్రగుంట్ల, ఆగస్టు 05, ప్రభాతవార్త:**
యర్రగుంట్ల అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐగా నరేష్ బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీ అయిన సీఐ ఈశ్వరయ్య నూతన సీఐ నరేష్ బాబుకు బాధ్యతలు అప్పగించారు. ఈ సంధర్భంగా నూతన సీఐ మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. అదేవిధంగా అసాంఘీక కార్యకలాపాల నిర్మూళనకు తమ వంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగితే ఉపేక్షించేది లేదని అన్నారు. నూతన సీఐకి ఎస్ఐలు భాస్కర్ రెడ్డి, చిరంజీవి, పోలీస్‌సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపి స్వాగతించారు.

## ముద్దనూరు ఎమ్మార్వోగా రమాకుమారి బాధ్యతలు స్వీకరణ



**ముద్దనూరు, ఆగస్టు 05, ప్రభాతవార్త:**
ముద్దనూరు మండల నూతన తహసీల్దార్‌గా రమాకుమారి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె దువ్వూరు మండలంలో విధులు నిర్వహిస్తూ ఎన్నికల బదిలీల్లో భాగంగా సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి జిల్లాలోని తలుపుల మండలానికి వెళ్లారు. అనంతరం ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా తలుపుల మండలం నుంచి ముద్దనూరుకు వచ్చారు. ఈ సంధర్భంగా రమాకుమారి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రజా సమస్యల వేదికలో రైతులు, ప్రజల నుండి వచ్చే వినతులు, ఫిర్యాదులను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా రైతులు, భూ యజమానులు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## పర్యవేక్షణ లోపం..తాగునీరు కలుషితం



**ముద్దనూరు, ఆగస్టు 05, ప్రభాతవార్త:**
కొండాపురం పైప్‌లైన్ లీకేజ్‌తో కలుషిత మైన తాగునీరు సరఫరా అవుతున్నా చూ సిచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు. స్థానిక ముద్దనూరు పట్టణ పరిధిలోని కడప-తాడిపత్రి ప్రధాన జాతీయ రహదా రి పక్కన నాలుగు రోడ్ల కూడలి సమీపం లో,వివేకావర్ధని జూనియర్ కాలేజి సమీపంలో కొండాపురం త్రాగునీరు ప్రాజె క్టు నుంచి వచ్చే ప్రధాన పైపులు కొన్ని నెలలుగా తీకేజి వలన త్రాగునీరు వృధా అవుతున్న పట్టణి అధికారులు. అసలే వర్షాలు సరిగా లేక పట్టణంలోని బోర్లలో నీటి శాతం తగ్గుముఖం పట్టడంతో మండలానికి ప్రధాన ఆధారమైన కొండాపురం త్రాగునీరు ప్రాజెక్టు నీరు వృధా అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని పట్టణవాసుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి త్రాగునీరు వృధా కాకుండా అరికట్టి బురదనీరు రాకుండా మంచినీరు రావాలని ప్రజలు కోరుతున్నారు.

## శివోహం ఆధ్వర్యంలో అన్నదానం



**ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 05, ప్రభాతవార్త:**
శివోహం అన్నప్రసాద సేవా సంఘం ప్రతి సోమవారం స్థానిక అగస్త్యేశ్వర స్వా మి ఆలయంలో నిర్వహించే అన్నప్రసాద సేవ కొనసాగుతోంది. కాగా ఈ సోమవారం శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, ఆయన ధర్మపత్ని కవిత, కుటుంబ సభ్యుల సహకారంతో దాదాపు 800మందికి అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివోహం అన్నప్రసాద సేవాసంఘం ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, విజయకుమార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి



**లక్కిరెడ్డిపల్లె,ఆగస్టు 5,ప్రభాతవార్త:**
సీజనల్ వ్యాధ్యులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోనంపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ సిద్దయ్య పేర్కొన్నారు.సోమవారం కోనంపేటలో దోమల నివారణపై ఇళ్లల్లో పైరత్రం స్ప్రే చేయించారు.ఈ సందర్భంగా కోనంపేట మురికి కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలల్లో పారిశుద్యం పై అవగాహన పెంచుకోవలని మరుగుదోడ్లల్లో నీరును ఇష్టానుసారంగా బజారుల్లో వదలకుండా బాత్రూం,ఇంటి ఆవరణంలో ఇంపుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే ఆసుపత్రికి వెల్లి రక్తపరీక్షలు చేయించుకోవాలన్నారు.దోమలు నివారించుటకు దోమతెరలు ఉపయోగించాలని,వర్షాకాలంలో నీరును కాచి తాగాలని ప్రజలకు సూచించారు.కోనంపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిదిలోని గ్రామాలల్లో అన్ని ఇళ్లల్లో పైరత్రం స్ప్రే చేయిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ కే రవీంద్ర,సర్పంచు లక్ష్మినారాయణ, మలేరియా సబా యూనిట్ ఆఫీసర్ జయచంద్ర సూపర్వైజర్ రామ్,సరస్వతి,ఏఎన్ఎంలు,హేమలత తదితరులు పాల్గొన్నారు.

## పుట్టావాండ్లపల్లె తాండాలో లీగల్ అవగాహన సదస్సు




**పీలేరు, ఆగస్టు 05 ప్రభాతవార్తః**
బడుగు బలహీన వర్గాలు , ఆదివా సులు నివాసిత ప్రాంతాల్లో న్యాయం, సామాజిక ఆరోగ్య అంశాలపై మేలైన అవగాహన ఎంతైనా అవసరమని తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారి రమేష్‌రెడ్డి, పీలేరు పారా లీగల్ వలంటీర్ గట్టప్ప సంయుక్తం గా తెలియజేశారు. సోమవారం మండల పరిధిలోని పుట్టావాండ్లపల్లె తండాలో పీలేరు న్యాయసేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో న్యాయసలహాలు , పీహెచ్‌సీ తలపుల వైద్యాధికారి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్యసేవలు, చికిత్సలు నిర్వహించడమైనదన్నారు. ఈసందర్భంగా గట్టప్ప వివరిస్తూ సమాజంలో బడుగు బలహీన వర్గాలు , ఆదివాసులు, మహిళలు, పిల్లలు ప్రస్తుత ప్రభుత్వం అందిస్తున్న మెరుగైన న్యాయ, ఆర్థిక, ఆరోగ్య సేవలను, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎవరు ఆర్థికంగా చితికిపోకుండా ఉన్న సదుపాయాల ను సద్వినియోగం చేసుకోవాలని అందుకు అవగాహన అవసరమన్నారు. గ్రామీణ బడుగులు అవసరమైతే పీలేరు న్యాయవిజ్ఞాన సేవలు సద్వినియోగం చేసుకోవాలని గట్టప్ప అన్నారు. వ్యాధుల నిర్మూలనకై నేడు ఆశకార్యకర్తలు, ఏఎన్ఎమ్, సీహెచ్ఓలు గ్రామీణ ప్రాంతాల్లో విరివిగా సందర్శించి చికిత్సలు నివారణ చర్యలు చేపడుతున్నారని అవగాహన కల్పించారు. ఉచిత వైద్యశిబిరంలో 32 మందికి చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోర్ గ్రూప్ సభ్యులు రాజమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, శ్రీనివాసులు, కష్ణయ్య, కుసుమ, లావణ్య, ఆశ , అంగన్‌వాడీ కార్యకర్తలు టీచర్లు,పాల్గొన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**పీలేరు, ఆగస్టు 05 ప్రభాతవార్తః**
నియోజకవర్గంలోని కలకడ మండల కేంద్రమైన కలకడలో వెలసిన శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారికి తొగటవీర క్షత్రియులచే శ్రావణమాసం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్దలతో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి వ్రతం చేసి కుంకుమార్చన నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. శ్రావణమాసంలో ప్రతిరోజు ఒక దేవతకు వ్రతం ఆచరించడం జరుగుతుందని భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## తహశీల్దారుగా భీమేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ



**పీలేరు, ఆగస్టు 05 ప్రభాతవార్తః**
మండల తహశీల్దారుగా మల్లంపల్లె భీమేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా తహశీల్దారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే విషయంలో సత్వరం స్పందిస్తామన్నారు. అలాగే విద్యార్థులకు దవపత్రాలతో పాటు రైతుల భూ సమస్యలను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన తహశీల్దారును రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్లు సుబ్రమణ్యంరెడ్డి, విజయ్‌రెడ్డి, ఆర్ఐ చాణక్య, వీఆర్ఓలు సురేష్‌రెడ్డి, ఎర్రయ్య, శిల్ప, కవిత, వీఆర్ఏలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## తెదేపా సీనియర్‌నేత చంద్రయ్య మృతి పార్టీకి తీరని లోటు



**ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి**
**పీలేరు, ఆగస్టు 05 ప్రభాతవార్తః**
మండలంలోని జాండ్ల పంచాయతీ ఆవులయ్యగారిపల్లెకు చెందిన ఆవుల చంద్రయ్య మృతి తెదేపాకు తీరని లోటు అంటూ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి కొనియాడారు. అనారోగ్యంతో మృతిచెందిన చంద్రయ్య సమాచారం అందుకున్న తెదేపా శ్రేణులతో కలిసి ఆయన మతదేహానికి పూలమాలవేసి నివాలులు అర్పించారు. తెదేపాకు చంద్రయ్యసేవలు మరువలేనివన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రయ్య కుటుంబానికి తెదేపా అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యేతో పాటు తెదేపా శ్రేణులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు.

## ఎలక్ట్రికల్ ఆక్సిడెంట్లకు తావు లేకుండా చూడండి

**డిఎఈ ఎన్.భరణీ కృష్ణ**




**మైదుకూరు ఆగష్టు 5, ప్రభాతవార్త :**
ఎలక్రికల్ ఆక్సిడెంట్లకు తావులేకుండా చూడాలని మైదుకూరు ఎలక్రికల్ డిప్యూటి ఇంజనీర్ ఎన్.భరణి కృష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం మైదుకూరు తన కార్యాలయంలో ఎలక్రికల్ అధికారులతొ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యలపై వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదికారులను కొరారు.33కెవి,11కెవి అంతరాయాలను వెంటనే పరిష్కరించి వినియోగ దారులకు విద్యుత్ సమస్యలు తీర్చాలన్నా రు.ట్రాన్స్ పార్మర్లు కాలిపొకుండా మందస్తు ట్రాన్స్ పార్మర్లపై చర్యలు తీసుకొవాలని కొరారు.సమస్య పరిష్కరించక పోతే అధికారుల మీద క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్లకు పరిష్కారం చూపాలని ఆధికారులను ఆధేశించారు.ఈ కార్యక్రమంలొ ఎలక్రికల్ అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

## చర్చీ ఆస్తులను అమ్ముకోవడం బిషప్ ఐజాక్ వరప్రసాద్‌కు తగదు




**కడప వైద్యవిభాగం, ఆగస్టు 5, ప్రభాతవార్త:**
చర్చీల ఆస్తులను కాపాడాల్సిన సీఎస్ఐ రాయలసీమ డయాసీస్ బిషప్ ఐజాక్ వరప్రసాద్ లీజుల పేరుతో అమ్ముకొని సొమ్ము చేసుకోవడం తగదని రాయలసీమ ప్రజా సంఘాల జేఏసీ నేతలు అవ్వారు మల్లికార్జునన, జేవీ రమణ, సంగటి మనోహర్‌లు అన్నారు. సోమవారం స్థానిక కోటిరెడ్డి సర్కిల్ వద్ద సీఎస్సై రాయలసీమ అధ్యక్ష మండలాలు, రాయలసీమ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో క్రైస్తవ ఆస్తుల పరిరక్షణ కోసం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లీజు సహజం గా 5 సంవత్సరాలు ఉంటుందని వీలైతే మళ్లీ 5 ఏళ్లకు పొడిగింపు చేసుకోవచ్చున్నారు. బిషప్ ఐజాక్ వరప్రసాద్ ఆ విధానాలను తుంగలో తొక్కి ఏకంగా 90 ఏళ్లకు లీజుకు ఇచ్చి అలాగే రిజిస్ట్రేషన్ చేసుకొని కోట్ల రూపాయలు సొమ్ము చేసుకోవడం జరిగిందని ఆరోపించారు. కమలాపురం పాస్టర్ ఐక్యతరావు, బండిరవికుమార్, జేసీ నాయకులు ఆంజనేయులు, బందెల ఓబయ్యలు ప్రసంగించారు.కలెక్టరు, జేసీ, కమిషనర్ దృష్టికి కూడా ఈ విషయం తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ నాయకులు శ్రీకృష్ణదేవరాయలు, జనతాదళ్ ప్రతాప్‌రెడ్డి, కైపు రామాంజనేయులు, వివిధ మండలాలకు చెందిన పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కంచిసూరి ఆధ్వర్యంలో పీలేరు ప్రభుత్వాసుపత్రికి వీల్‌ఛైర్స్ వితరణ



**పీలేరు, ఆగస్టు 05 ప్రభాతవార్తః**
పట్టణంలో నూతనంగా నిర్మించిన వందపడకల ఆసుపత్రికి రోగుల సహాయా ర్థం కె.రామయ్య, ఎం.హరినాథనాయు డు, సి.శ్రీనివాసులు దాతలు రెండు వీల్‌ఛైర్స్‌ను వితరణ చేశారు. ఈకార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షులు దళవా యి సురేష్‌కుమార్‌రెడ్డి అలియాస్ (కంచి సూరి) ఆధ్వర్యంలో సోమవారం అందజే శారు. ప్రమాదాలు జరిగినా, ప్రాణాపాయ అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల కోసం తెదేపా శ్రేణులు మానవత్వం చాటుకున్నారు. సొమ్మున్నవాళ్లు ఎంతమంది ఉన్నా సమస్యలపై స్పందించేవాళ్లు కొంతమంది ఉన్నా చాలు అంటూ సహాయమందించారు. సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, సరస్వతి మాట్లాడుతూ మానవతా దక్పథంతో ఆసుపత్రిలో ఉన్న సమస్యను గుర్తించి పేషెంట్‌లను అత్యవసర విభాగానికి తరలించే వీల్‌ఛైర్లు అందించడం సంతోషకరమని వైద్యులు కతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు షామియాన జయన్న, రెడ్డి ముని, కటారి మురళీమోహన్, కటారి సురేష్, మోహన, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాస ఉత్సవాలకు ఆహ్వానం



**వేంపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త ః**
వేంపల్లెలోని వృషభాచలేశ్వరస్వామి దేవస్థానం పరిధిలో జరిగే శ్రావణమాస ఉత్సవాల కార్యక్రమాలకు హాజరు కావాలని టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి సతీమణి లతారెడ్డి, వేంపల్లె మండల టీడీపీ పరిశీలకుడు రఘునాథరెడ్డిలను దేవస్థాన ఈవో విశ్వనాథ్‌రెడ్డి కోరారు. సోమవారం సింహాద్రిపురంలో ఉన్న బీటెక్ రవి సతీమణి లతారెడ్డి, టీడీపీ మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి, పద్మావతిలను వృషభాచలేశ్వరస్వామి దేవస్థానం తరపున ఈవో విశ్వనాథ్‌రెడ్డి, ప్రధాన అర్చకుడు హరిప్రవీణ్, టీడీపీ నేత పివిరమణలు ఆహ్వాన పత్రికలను అందించారు. వృషభాచలేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టే ప్రత్యేక పూజా కార్యక్రమాలకు రావాలని బీటెక్ రవి దంపతులను, రఘునాథరెడ్డి దంపతులను ఆహ్వానించినట్లు దేవస్థానం ఈవో విశ్వనాథరెడ్డి తెలిపారు. ఈ ఏడాది శ్రావణమాస ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## రాయలసీమ సమస్యలపై దృష్టి పెట్టండి



**వేంపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త ః**
రాయలసీమ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టి పెట్టాలని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. విభజన చట్టంలో సెక్షన్ 46 ప్రకారం రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్‌కండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ కింద కేంద్రం రూ.24350కోట్లు నిధులు ఇవ్వాలన్నారు. కానీ ఇప్పటి వరకు కేవలం రూ.1050కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు. మిగిలిన నిధులను చంద్రబాబునాయుడు తెప్పించి సీమను అభివృద్ధి చేయాలని కోరారు. ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రజల మన్ననలు పొందేలా సేవలందిస్తా



**తొండూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త ః**
ప్రజల మన్ననలు పొందేలా సేవలం దిస్తానని తహసీల్దారు బి.రామచంద్రుడు అన్నారు. తొండూరు మండల తహసీల్దారుగా సోమవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన జిలాని సత్యసాయిజిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దారు రామచంద్రుడు మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దారుకు సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దారు రామకృష్ణారెడ్డి, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అదుపుతప్పి టిప్పరు బోల్తా



**తొండూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త ః**
కంకరలోడుతో వెళ్తున్న టిప్పరు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటన తొండూరు మండలంలోని ఇనగలూరు సమీపంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పులివెందుల నుండి ముద్దనూరు వైపు కంకర లోడుతో వెళ్తున్న టిప్పరు ఇనగలూరు గ్రామ సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి బోల్తా పడింది. వాహనంలో డ్రైవరు, క్లీనరు మాత్రమే ఉండగా ఆరు సురక్షితంగా బయట పడ్డారు.

## ఇనగలూరులో ఇరువర్గాల మధ్య ఘర్షణ

**తొండూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త ః**
తొండూరు మండలంలోని ఇనగలూరులో ఆదివారం రాత్రి ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. నాగేశ్వరరెడ్డి అనే వ్యక్తి దస్తగిరిరెడ్డికి అప్పు ఉండగా డబ్బులు అడిగాడు. దీంతో మాటా మాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. దీంతో ఇరు కుటుంబ సభ్యులతో పాటు మరికొందరు గొడవపడ్డారు. ఈ దాడిలో గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి, మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో పులివెందుల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న సీఐ బాలమద్దిలేటి, ఎస్సై లక్ష్మినారాయణలు హుటాహుటిన గ్రామానికి చేరుకుని చెదరగొట్టారు. ఇరువర్గాలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మినారాయణ తెలిపారు.

## సభ్యత్వ నమోదు విజయవంతం

**కడప కార్పొరేషన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:**
జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని జనసేన కడప నియోజకవర్గ కోఆర్డినేటర్ సుంకర శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఎన్జీవో కాలనీలోని గంగమ్మ దేవాలయం వద్ద సభ్యత్వ నమోదుగా పాల్గొన్నారు. సుంకర శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కడప నియోజకవర్గంలో 4వేల పైచిలుకు సభ్యత్వ నమోదు చేశామని చెప్పారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీ బలోపేతం కోసం చేపట్టిన సభ్యత్వం దేశంలోని ఏ ఎపార్టీ చేపట్టలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో 12 లక్షల పైచిలుకు సభ్యత్వాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఓబులేసు, రవీంద్రబాబు, చింతల రామకృష్ణ, వెంకట సుబ్బయ్య, నరేంద్ర, చలపతి, రాజు, సుబ్రమణ్యం, తోట నాగరాజు, అశోక్, రామకృష్ణ, లావణ్య, శశిరేఖ, లహరి తదితరులు పాల్గొన్నారు.

## గండి దేవస్థానంలో అవినీతిపై విచారణ జరిపించాలి



**వేంపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త ః**
గండిలో జరుగుతున్న అవి నీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని వేంపల్లె మండల టీడీపీ కన్వీనరు రామము నిరెడ్డి, గండి క్షేత్రం మాజీ ఛైర్మన్ వడ్లకుంట రాజారావులు డిమాండ్ చేశారు. సోమవారం వేంపల్లెలోని టీడీపీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో వారు మాట్లాడారు. గండిక్షేత్రం అసిస్టెంట్ కమీషనరు వెంకటసుబ్బ య్యతో వారు మండిపడ్డారు. శ్రావణమాస ఉత్సవాలకు సంబంధించి ముద్రించిన ఆహ్వాన పత్రికల్లో ప్రోటోకాల్ పాటించకుండా ఆహ్వానపత్రికలను ముద్రించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, దేవదాదాయశాఖ మంత్రి రామనారాయణరెడ్డి, సంబంధిత ఇతరుల ఫోటోలు ఆహ్వాన పత్రికల్లో లేకపోవడం బాధాకరం అన్నారు. అందుకు బాధ్యులైన అసిస్టెంట్ కమీషనరు వెంకటసుబ్బయ్య, ప్రధాన అర్చకుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే హారతిపల్లెంలో డబ్బులు పడకుండా హుండీలోనే భక్తులు డబ్బులు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత ఈవోగా పనిచేసిన ముకుందారెడ్డి శాశ్వత నిత్యాన్నదానం కోసం రూ.4కోట్లు వరకు దాతల నుండి వసూలు చేశారని తెలిపారు. ఆ డబ్బులను బ్యాంకులో జమ చేశారని, అయితే శ్రావణమాసం ఉత్సవాల సందర్భంగా ఆ డబ్బులను దుర్వినియోగం కాకుండా చూడాలని ఆయన కోరారు. ప్రస్తుతం ఉన్న ఈవో వెంకట సుబ్బయ్యను తొలగించి మంచి అధికారిని నియమించాలన్నారు. దేవస్థానం తరపున తాయత్తులు విక్రయాలు చేసుకోకుండా అర్చకులే తమ ఇళ్లల్లో పెట్టుకుని విక్రయాలు చేస్తున్నట్లు ఆరోపించారు. దేవస్థానాన్ని సొంత ఆస్తిలా భావిస్తూ కోట్ల రూపాయలు సంపాదించారన్నారు. సంపాదించిన వాటిపై కూడా విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టాలని, అలాగే ఆలయంలో చక్రం తిప్పుతున్న అర్చకుడిని కూడా దూర ప్రాంతాలకు బదిలీ చేయాలని, ఈ విషయాలను సీఎం చంద్రబాబు, మంత్రి రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాపిరెడ్డి, మడకా శ్రీను, వేమకుమార్, బ్రహ్మానందరెడ్డి, జగదీష్, శివ, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు



పెద్దమండ్యం ఆగస్టు 5 ప్రభాతవార్త

సీజనల్‌వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడివో వెంకటరమణ్య సోమవారం ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని పెద్దమండ్యం పంచాయితీ చెరువుకిందపల్లెలో పారాశుద్యం పై ప్రత్యేకదృష్టి పెట్టారు. పంచాయితీ కార్యదర్శి జగన్ జనార్ధనలు మురుగు కాలువల్లో పూడికలను తీసివేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించారు. కాలంలో మార్పులు గాలిలో అంటురోగాలు, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రాణాంతక వ్యాదులు ప్రబలుతున్నాయని. వాటిపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంచినీటిని కాచివడగట్టి త్రాగాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాదులు దరికి రావన్నారు.

## సెప్టెంబరు 7, 8 ఆరోగ్య మాత ఉత్సవాలు

కడప వైద్యవిభాగం, ఆగస్టు 5, ప్రభాతవార్త:

జగత్ జనని, ఆరోగ్య ప్రధాయిని, అద్భుతాల మరియు తల్లి కడప వేలంగణి ఆరోగ్య మాత ఉత్సవాలు సెప్టెంబరు 7, 8 తేదీల్లో అంగర రంగ వైభవంగా జరుగనున్నదని ఈ మహోత్సవాలలో అందరూ పాల్గొని మరియతల్లి ద్వారా మేలైన ఆరోగ్య మాత పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ రెవ ఫాదర్ ఎండీ ప్రసాదరావు తెలిపారు. సోమవారం ఆరోగ్యమాత చర్చీ నందు తిరునాళ్ల గోడ పత్రాలను మేత్రాసన కోశాధికారి రెవరెండ్ ఫాదర్ సంబటూరు సురేష్, కేథడ్రల్ విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ ఈరి మరియన్న, బిషప్ సెక్రటరీ రెవ ఫాదర్ జార్జి రెవ ఫాదర్ సుధాకర్, సహాయ డైరెక్టర్ రెవరెండ్ పిల్లి మహేష్, ఆరోగ్యమాత మదర్ జనరల్ సుపీరియర్ సెల్వి రాయప్పన్, చర్చీ పెద్దలతో కలిసి ఆవిష్కరించారు.

## మానవత సంస్థకు రూ.2001600 విరాళం

గాలివీడు, ఆగస్టు 5(ప్రభాతవార్త):



మండలంలోని ప్యారంపల్లి గ్రామ పంచాయతీ రెడ్డివారిపల్లికు చెందిన గీదర ఈశ్వర్‌రెడ్డి కుమారుడు గీదర నాగభూషణ్‌రెడ్డి ఎన్‌ఆర్‌ఐ మానవత సంస్థకు రూ. 2001600 లను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గీదర ధర్మారెడ్డి, మానవత సంస్థ ఛైర్మన్ సుబ్బిరెడ్డి, కన్వీనర్ శివారెడ్డి, ట్రెజరర్ చంగల్‌రాజు, ప్రెసిడెంట్ మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రామసముద్రం వాసి మృతి

రామసముద్రం, ఆగస్టు 5 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో రామసముద్రం వాసి మృతి చెందిన సంఘటన సోమవారం వెలుగుచూసింది. రామసముద్రం మండలం భూసానికురప్పల్లెకుచెందిన కె.రామచంద్ర(50) ఆదివారం సాయంత్రం కాలిఫ్లవర్‌ను ఐచర్‌వాహనంలో చెన్నై మార్కెట్‌కు తీసుకెలుతుండగా రాణిపేట వద్ద కారును తప్పించబోయి వాహనం బోల్తాపడింది. దీంతో రామచంద్ర అక్కడిక్కడే మృతి చెందగా డ్రైవర్‌కు గాయాలయ్యాయి.

## 6న మండల మీట్

రైల్వేకోడూరు,ఆగస్టు 5,ప్రభాతవార్త:

రైల్వేకోడూరు మండలంలో మంగళవారం 10 గంటలకు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సంబంధిత ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపీపీ,జడ్పిటిసి ఎంపీటీసీలుతో పాటు ఆయా శాఖల అధికారులు పేర్కొన్నారు. తప్పక ఈ సమావేశానికి సమగ్ర సమాచారంతో హాజరుకావాలని వారు పేర్కొన్నారు.

## రామసముద్రం తహాశీల్దార్‌గా నిర్మలాదేవి

రామసముద్రం, ఆగస్టు 5 ప్రభాతవార్త :



రామసముద్రం తహాశీల్దార్‌గా నిర్మలాదేవి నియామకం అయ్యారు. సోమవారం ఆమె బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ తహాశీల్దార్‌గా ఉన్న శ్రీనివాసులు అనంతపురంకు బదిలీ కావడంతో నిర్మలాదేవిని నియామకం చేశారు. ఈ సందర్బంగా తహాశీల్దార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ దీంతో పాటు ప్రజా రెవెన్యూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహశీల్దార్ శ్రీనివాసరావు, ఆర్ఐ నాగరాజు, మండల సర్వేయర్ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్న రెడ్డప్ప, భార్గవి, రెహామాన్, శేఖర్, రఘురామ్, శ్రీనివాసులు, అశ్విని రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిగుంటలో తల్లిపాల వారోత్సవాలు



రైల్వేకోడూరు,ఆగస్టు 5,ప్రభాతవార్త:

రైల్వేకోడూరు మండలంలోని సెట్టిగుంట సెక్టార్లో ఐసిడిఎస్ సిడిపిఓ సౌభాగ్యమ్మ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సూపర్వైజర్ ఎం గుణవతి, యశోదల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి తల్లి పుట్టిన బిడ్డకు ముర్రుపాలు అమృతంతో సమానమని తప్పక బిడ్డలకు తన పాలను ఇవ్వాలని వారు సూచించారు.అదే విధంగా పోత పాల వల్ల ఎన్నో అనారోగ్యాలు ఎదురవచ్చని తప్పక ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలే అమృతంగా భావించి తల్లిపాలును ఇవ్వాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బస్సు బైక్ ఢీకొని వ్యక్తి మృతి

గాలివీడు, ఆగస్టు 5(ప్రభాతవార్త):



ఎదురెదురుగా వస్తున్న బస్సు బైక్ ఢీకొన్న ప్రమాదంలో ముండ్ల ఆదినారాయణరెడ్డి(50) మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు మృతుడు తంబళ్లపల్లి మండలం దేవరింటిపల్లె నివాసి. కాగా గాలివీడు మండలం ఉయ్యాలవాండ్లపల్లిలో తన కుమార్తెను ఇచ్చి వివాహం చేశాడు. సోమవారం కుమార్తెను, మనుమరాలిని చూసి తిరుగు ప్రయాణంలో గాలవీడులో తన వ్యక్తిగత పనులు చూసుకుని వెళ్తుండగా మార్గమధ్యలో కుమ్మరపల్లె కొయ్యమిషన్ వద్ద మదనపల్లి నుండి వస్తున్న హయ్యర్ బస్ డ్రైవర్ ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొనడంతో ద్విచక్రవాహన చోదకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. కేసు నమోదు చేసిన పోలీసులు పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని లక్కిరెడ్డిపల్లెకు తరలించారు.

# రూ.2కోట్లతో నగరవనం అభివృద్ధి -సబ్‌డిఎఫ్ఓ

మదనపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త :



రూ.2కోట్లతో పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో నగరవనం అభివృద్ధి చేయనున్నట్లు సబ్‌డివిజనల్ అటవీశాఖ అధికారి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ అభివృద్ధికి కూడా ప్రతిపాదనలు పంపామన్నారు. రాష్ట్రంలో అరకు తరువాత హార్సిలీహిల్స్ పర్యాటక కేంద్రమన్నారు. ఇప్పటికే మూడు అతిధిభవనాలను ఆధునీకరణ చేశామన్నారు. మరో రెండు అతిధి భవనాల అభివృద్ధికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. వన్యమృగాలు, క్రిష్ణజింకల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతామన్నారు. ఎర్రచందన అక్రమ రవాణాను అరికట్టేలా కూబింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నర్సరీల్లో రైతులకు అందుబాటులో ఎర్రచందనం, నేరేడు, నారేటి మొక్కలను అందుబాటులో ఉంచామన్నారు. నగరవనంలో ఇప్పటి వరకు 80శాతం అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయన్నారు. పర్యాటకుల కోసం 5హెక్టార్లల సెల్ఫీపాయింట్, బ్యూటిఫికేషన్ అందమైన ఈతచెట్లు, చిన్నపిల్లలను సంతోషపరిచేలా పలు పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అడవుల సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

## చిన్నచౌకు సీఐగా తేజమూర్తి బాధ్యతలు

కడప క్రైం, ఆగస్టు 5, ప్రభాతవార్త:



కడప నగరంలోని చిన్నచౌకు సీఐగా ఎస్.తేజమూర్తి సోమవారం బాధ్యతలు చేపట్టారు. 2002 బ్యాచ్‌కు ఆయన కర్నూలు, అనంతపురం చిత్తూరు జిల్లాలో ఎస్సైగా పనిచేశారు. 2017లో సీఐగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం కర్నూలు జిల్లా ఆధోని వన్‌టౌన్ సీఐగా పని చేస్తూ కడప చిన్నచౌకుకు బదిలీ అయ్యారు. చిన్నచౌకు సీఐగా బాధ్యతలను చేపట్టిన సీఐ తేజమూర్తి విలేకరులతో మాట్లాడుతూ తమ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు.

## కూటమి ప్రభుత్వంలో మరణమే శరణ్యమా..



జమ్మలమడుగు, ఆగస్టు 5, ప్రభాతవార్త:

స్కీమ్ వర్కర్లకు కూటమి ప్రభుత్వంలో మరణమే శరణ్యమా అని సీఐటీయూ టౌన్ అధ్యక్షులు జి.ఏసుదాస్, సీఐటీయూ పట్టణ కార్యదర్శి దాసరి విజయ్‌లు సంయుక్తంగా తెలిపారు. సోమవారం వారు స్థానిక ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి విగ్రహం వద్ద మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఆరు మండలాల గ్రామాలలో కూటమి ప్రభుత్వం కింది స్థాయి రాజకీయ నాయకులు స్కీం వర్కర్లపై భౌతిక దాడులు చేస్తూ వారి ఉద్యోగాలకు రాజీనామా చేయాలని తీవ్రమైన ఒత్తిడి పెడుతున్నారన్నారు. ఏపీలో ఉన్న అన్ని జిల్లాలో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. ఏపీలో ఉన్న అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్ ఆయాలను, ఉపాధి హామీ ఫీల్డ్ ఆఫీసర్లను ప్రభుత్వ హాస్టల్లో పని చేసే వారు, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను ఇలా అనేక ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న వర్కర్లపైన అనేక రూపాల్లో దాడులు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న వారిపైన సంబంధిత అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థలలో అనేక ఏళ్ల నుంచి పనిచేస్తున్న స్కీం వర్కర్ల పట్ల స్థానిక రాజకీయ నాయకులు ఒత్తిడి చేస్తున్నారని చేసేది ఏమీ లేక మరణమే శరణ్యమంటూ చావుల అంచులకు చేరుతున్నారన్నారు. ఇంట్లో ఉద్యోగం చేసే కుటుంబ పెద్దను కోల్పోతే వారి పిల్లల భవిష్యత్తు ఏం కావాలని మండిపడ్డారు. ఇకనైనా దాడులు ఆపి న్యాయబద్ధంగా ఉండాలని కోరారు. లేని పక్షంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామన్నారు.

## మాన్నూరు సిఐకి మండల నాయకుల సన్మానం

రాజంపేట, ఆగష్టు 05 ,ప్రభాతవవార్త :



రాజంపేట మండలంలోని రూరల్ మన్నూరు సిఐగా సోమవారం బధ్యతలు రామాంజనేయుడుకి మండల నాయకులు ఘనంగా మర్యాద పూర్వకంగా కలసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాజంపేట రూరల్ పరిధిలో శాంతి బద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా కృషి చేయాలని తెలుగు దేశం పార్టీ నాయకులు ఆయనను కోరారు. బాధ్యతలు చేపట్టిన సిఐ మాట్లాడుతూ శాంతి బద్రతల పర్యవేక్షణ చేపట్టేందుకు పార్టీ నాయకులు ప్రజల సహకారం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు షతీష్ కుమార్ రాజు, సుబ్బరాజు, శివకుమార్, సూర్యనారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పంటలను ఈ పంట యాప్‌లో నమోదు చేయాలి




రామాపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త:

మండలంలో సాగు చేసిన పంటలను రైతు వివరాలను ఈ పంట యాప్ లో నమోదు చేయాలని మండల వ్యవసాయాధికారి వై.నాగమణి అన్నారు. స్థానిక తహాసీల్దారు కార్యాలయంలో సోమవారం రైతు సేవా కేంద్రం ఇన్‌ఛార్జిల, వీఆర్వోల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని 12 రెవెన్యూ గ్రామాల్లో వీఆర్‌ఓల సహకారంతో రైతు సేవా కేంద్రం ఇన్‌ఛార్జిలు ఫీల్డ్ లెవెల్‌లో పంట సాగు చేసిన రైతు వివరాలు పంట వివరాలు ఈ పంట యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. మండలంలోని 12 రెవెన్యూ గ్రామాల్లో ముందుగా వీఆర్వో జాయింట్ ఎ ల్‌పీ నెంబరులో రైతు యొక్క విస్తీర్ణం వారీగా ఖాతా వారీగా లాగిన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ పంట యాప్ గురించి వీఆర్వోలకు రైతు సేవా కేంద్రం ఇన్‌ఛార్జిలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దారు సిద్ధార్థ్ రాయల్ ఏఎస్‌ఓ నాగార్జున, ఏఈఓ కవిత, ఐతు సేవా కేంద్రం ఇన్‌ఛార్జిలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## సచివాలయానికి సిఎం చిత్రపటం అందజేత

బద్వేలు అర్బన్, ఆగస్టు 5 ప్రభాతవార్త :

పట్టణంలోని 12వ వార్డు శివానగర్ సచివాయానికి సోమవారం టీడీపీ నాయకులు కె.శ్రీనివాసులు, జనసేన యువ నాయకులు వంశీకృష్ణలు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రాపటాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు బాలరాజు, రంగయ్య, వెంకటసుబ్బయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గడ్డి విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి



కలికిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లెలోని రైతు భరోసా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సబ్సిడీ గడ్డివిత్తనాలను రైతులకు సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం పనిచేస్తోందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రైతులకు సంక్షేమం కోసం గడ్డివిత్తనాలు సబ్సిడీతో ఇస్తున్నారని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలికిరి ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.కె.వి.నాయుడు రైతులనుద్దేశించి మాట్లాడుతూ మొక్కజొన్న మరియు జొన్న విత్తనాలు సుమారు 75% సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తోందన్నారు. కలికిరి మండలానికి ఈ దఫా 1300 కిలోల జొన్నలు మరియు 2700 కిలోలు మొక్క జొన్నలు ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. మొక్క జొన్న విత్తనాలు 5 కిలోల సంచి ప్రభుత్వ సబ్సిడీ పోను రూ.225 రూ.85, అలాగే జొన్నలు 5 కిలోల సంచి సబ్సిడీ రూ.345 పోను రూ.115 రైతులు చెల్లించి విత్తనాలు కొనుగోలు చేయవచ్చన్నారు. ఈ విత్తనాలు గుండ్లూరు, మర్రికుంటపల్లె, పల్లవోలు, మునేల్లపల్లె, గుట్టపాలెం రైతు సేవా కకేంద్రాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ గడ్డి విత్తనాల పంపిణీ కార్యక్రమానికి మర్రికుంటపల్లె సర్పంచ్ రెడ్డిరామ్, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటపతి, మండల తెలుగు యువత నాయకులు శ్రీనివాసులు, పశువైద్యాధికారి డా.గిరినాథ్, శ్రీమతి గాయత్రి పంచాయతీ కార్యదర్శి, పశు సహాయకులు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతులు కల్పించిన తర్వాతే పని సర్దుబాటు చేయాలి

బద్వేలు, ఆగస్టు 5 ప్రభాతవార్త :



జీఓ నెంబర్ 117ను రద్దుచేసి నెలవారి పదోన్నతులు కల్పించిన తర్వాతనే పని సర్దుబాటు చేయాలని డెమోక్రటిక్ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు రవిశంకర్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జీవో నెంబరు 117 విద్యారంగంపై తీవ్ర ప్రభావం చూపుతోందని దీనివలన విద్యారంగం తీవ్రంగా నష్టపోతోందన్నారు. అలాగే 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేయడం వలన 1,2 తరగతులలో విద్యార్థుల సంఖ్య పూర్తిగా తగ్గుముఖం పట్టి పాఠశాలల ఉనికికే ప్రమాదం ఏర్పడిందన్నారు. అంతేగాక ఉన్నత పాఠశాలలో ఆంగ్ల, తెలుగు మీడియంలను సమాంతరంగా ఉండేటట్లు చేసి వాటికి అవసరమగు ప్రధానోపాధ్యాయులు మరియు స్కూల్ అసిస్టెంటు అవసరమగు పోస్టులకు అర్హత గల ఉపాధ్యాయులచే పదోన్నతుల కల్పించిన అనంతరం వర్క్ అడ్జస్ట్‌మెంటు చేయాలని కోరారు. అంతేకాక ప్రభుత్వం అందించే తల్లికి వందనమును కేవలం ప్రభుత్వపాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు మాత్రమే వర్తింప చేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## కొనసాగుతున్న దాడులు

- 2వ పట్టణ ఇన్‌స్పెక్టర్ ఇబ్రహీం

కడప క్రైం, ఆగస్టు 5, ప్రభాతవార్త:

కడప జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు పర్యవేక్షణలో డిస్ట్రిక్ట్ నార్కోటిక్స్ కంట్రోల్ సెల్ ఆధ్వర్యంలో గంజాయి విక్రయాలపై విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నామని చిన్నచౌకు ఇన్‌స్పెక్టర్ నరసింహారెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో 2వ పట్టణ పీఎస్ పరిధిలో 3కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ముగ్గురిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇన్‌ఛార్జి డీఎస్పీ సుధాకర్ సూచనలతో సోమవారం తమ సిబ్బందితో తనిఖీలు చేస్తుండగా 2వ పట్టణ సీఐ ఇబ్రహీం మరియు సిబ్బంది దేవుని కడప రోడ్డు మార్కెట్ యార్డు ఎదురుగా గంజాయి విక్రయిస్తున్న గంటా రాజేష్‌కుమార్, భీమనబోయిన సుధీర్, నీలం గిరిశంకర్‌లను అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుంచి రూ.30వేలు విలువ చేసే గంజాయితో పాటు 2 ఫోన్లు, రూ.15000 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

## ప్రాణాల మీదకు తెస్తున్న స్పీడు బ్రేకర్లు

మైదుకూరు ఆగష్టు 5, ప్రభాతవార్త :

మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలోని ప్రొద్దుటూరు రోడ్డు బైపాస్ వద్ద గల బ్రేకర్లు ప్రమాదకరంగా తయారయ్యాయని, స్పీడు బ్రేకర్లు ఎత్తు వేయడం వలన వాహనచోదకులు తరుచు ప్రమాదాలకు గురౌతున్నారని స్థానికులు తెలిపారు.స్పీడు బ్రేకర్ల వద్ద ఎటువంటి చూచికలు గానీ వెలుతురు గానీ ఎర్పాటు చేయకపోవడంతొ ప్రమాదాలకు నిలయంగా మారాయన్నారు. ఇప్పటికైన మునిసిపల్ అధికారులు గానీ,హైవే అధికారులు కానీ వేగ నిరోధకాల ఎత్తు తగ్గించి సూచికలను ఎర్పాటు చేసి రాత్రి పూట ప్రమాదాలు జరగకుండా లైట్లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుచున్నారు.

## ఐటీఐ 3వ విడత అడ్మిషన్లకు ఆహ్వానం

తంబళ్లపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ టీఎన్ వవెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో చేరే విద్యార్థులు 3వ విడత అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎం.నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 2 నుంచి 26 వరకు ఐటీఐ నందు నేరుగా దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు. ఐటీఐలోని ఖాళీగా ఉన్న ఎలక్ట్రీషియన్ 8, ఫిట్టర్ 15, డ్రాఫ్ట్‌మెన్ సివిల్ కోర్సు 10 సీట్లు ఉన్నాయని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గండి పుణ్యక్షేత్రంలో కోదండరామస్వామి ఆలయం వద్ద అంగళ్ళు తొలగింపు

చక్రాయపేట, ఆగుష్టు 5, ప్రభాతవార్త:



జైశ్రీరామ్ గండి పుణ్యక్షేత్రంలో కొలువైన కోదండరామిస్వామి దేవస్థానం మండలంలోని మార్రేలమడక గ్రామంలో ఆలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం కోదండరామస్వామి సంబంధించినదని అక్కడ అంగళ్లు ఉంచకూడదు శ్రావణమాసంలో స్వామి వారి సేవ కోసమే అన్న దానానికి భజనలకు ఏర్పాటు చేసుకోవాలని బిజెపి నాయకులు గండి క్షేత్రం ఏవో కు వినతి పత్రం అందించారు బిజెపి సీనియర్ నాయకులు నేషనల్ బిజెపి కౌన్సిల్ మెంబర్ కే.రామచంద్ర రెడ్డి గారు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ గారు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుమన్ మహిళా మోర్చా నాయకురాలు పి విజయలక్ష్మి సీనియర్ బిజెపి నాయకులు లక్ష్మి వేంపల్లి మండలాధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి బీజేవైఎం కడప జిల్లా వైస్ ప్రెసిడెంట్ అసిస్టెంట్ సోము దశరథ రాయులు పాల్గొన్నారు.

## క్రికెట్ ఫైనల్ విజేత ఎలిఫెంట్ 11 జట్టు



గాలివీడు, ఆగస్టు 5(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని గోరాన్‌చెరువు గ్రామం వడిశలవంకపల్లి వద్ద జరిగిన హనుమాన్ క్రికెట్ యూత్ టోర్నమెంట్ విజేత ఎలిఫెంట్ 11 జట్టు, రన్నర్స్ విహారి కింగ్స్ జట్టు ప్రధమ బహుమతిని మండల వైకాపా యూత్ లీడర్ మంచూరి వెంకటరమణారెడ్డి అందించగా ద్వితీయ బహుమతి నవాజ్‌బాషా, తృతీయ బహుమతి సురేష్ కప్పులు స్పాన్సర్ శమీర్ క్రీడాకారులకు భోజన సదుపాయాన్ని విహారీ హోటల్ విష్ణు, మంచినీటి సౌకర్యం ఆర్యశంకర్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ శివారెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం : ఎమ్మెల్యే



మదనపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త :

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దామంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం పట్టణంలోని సాయిచిత్ర థియేటర్ పక్కన మున్సిపల్ కమీషనర్ ప్రమీళ ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి వార్డులోనూ, ప్రతి ఇంటి వద్ద మొక్కలను విధిగా నాటాలన్నారు. మొక్కలను విరివిగా పెంచి కాలుష్య నియంత్రణకు కృషి చేయాలన్నారు. కొత్తగా నిర్మించే ఇండ్ల వద్ద ప్లానింగ్ ఇచ్చేటప్పుడే మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించినపుడే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాబునాయుడు, గాంధీ, రామక్రిష్ణ, రామాంజనేయులు, జేసిబి వేణు, షంషీర్, నాగూర్‌వల్లి, సంఘం శీన, జీవినాయుడు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలి

మాలలచే సబ్‌కలెక్టరేట్ ముట్టడి



మదనపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త :

ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలంటూ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శనం ఆద్వర్యంలో సబ్‌కలెక్టరేట్‌ను ముట్టడించారు. సోమవారం నిమ్మనపల్లె సర్కిల్ నుంచి మాలమహానాడు నాయకుల ఆధ్వర్యంలో సబ్‌కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ, సిఎం డౌన్, డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఎస్సీ వర్గీకరణ వెంటనే ఉపసంహరించుకోవాలని పెద్దఎత్తున నిరసనలు వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఎస్‌సి వర్గీకరణ తీర్పును వ్యతిరేకించాలని నినాదాలు చేశారు. ఈ సందర్బంగా నాయకులు యమలా సుదర్శనం మాట్లాడుతూ గత 25ఏళ్ళుగా వర్గీకరణ జరిగితే దళితులను విడదీయడమే కాక ఓట్ల రాజకీయాలకు విరుద్ధమని తెలిపారు. అనంతరం సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్‌ఆర్ఐ అశోక్, ఎస్‌టిడి హరి, ధరణి, వీరభద్ర, చంద్రయ్య, మల్లికార్జున, మల్లెల మోహన్, మాలతోటి నరేష్, లక్ష్మీపతి, కప్పల రమణ, భాస్కర్, మోహన్, గ్యాస్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లె తహాశీల్దార్‌గా ఖాజాబి

మదనపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త :

మదనపల్లె తహాశీల్దార్‌గా ఖాజాబీ నియామకం అయ్యారు. సోమవారం ఆమె బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ తహాశీల్దార్‌గా ఉన్న రమాదేవి అనంతపురంకు బదిలీ కావడంతో ఖాజాబీని నియామకం చేశారు. తహాశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె ఎమ్మెల్యే షాజహాన్‌బాషాను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం తహాశీల్దార్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## నీటిసమస్యను తీర్చాలని కమీషనర్‌కు విన్నపం

మదనపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త :



పట్టణంలోని రెండవ వార్డు మునెప్పకాలనీలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది సమస్యను పరిష్కరించాలంటూ ఆ వార్డు మహిళలు మున్సిపల్ కమీషనర్ ప్రమీళకు విన్నవించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేధికలో మహిళలు కమీషనర్‌కు విన్నవించారు. గతవారం రోజులుగా నీటిసమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. బోరు మరమ్మత్తులకు గురికావడంతో ప్రైవేటు ట్యాంకర్లను ఆశ్రయించి కొనుగోలు చేసుకొంటున్నామన్నారు. అదే విధంగా రామ్‌నగర్ పార్కులో ఆర్చి వద్ద ఆర్‌ఆర్‌పైపు తొలగించి మొక్కలకు నీరు పోయాలని తెలిపారు. మోతీనగర్‌లో కుక్కల బెడద ఎక్కువుగా ఉందన్నారు. బెంగుళూరు బస్టాండులో షాపురూముల వద్ద వెహికల్ సమస్యలు ఎక్కువుగా ఉందని ఫిర్యాదు చేశారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ ప్రజలు విన్నవించిన సమస్యలపై చర్యలు తీసుకొంటామన్నారు.

# ముర్రు పాలు బిడ్డకు సరైన పోషక ఆహారం





ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 05, ప్రభాతవార్త:
తల్లి పాల ద్వారా బిడ్డకు సరైన పోషణ లభిస్తుందని సీడీపీఓ హైమావతి, మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలోని స్త్రీ శక్తి భవన్‌లో ఐసీడీఎస్ ప్రాజెక్టు ప్రొద్దుటూరు అర్బన్ పరిధిలోని సిడిపిఓ హైమావతి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి గర్భవతులకు, తల్లులకు సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం నుండి లభించే పథకాల గురించి వివరించారు. తల్లిపాలు బిడ్డకు అందించడం వలన బిడ్డకు ఆప్యాయత, అనుబంధం ఏర్పడుతుందని తెలిపారు. తల్లి పాలలో, తల్లి నుండి బిడ్డకు కావలసిన పోషక విలువలు అందుతాయని తల్లిపాలు త్రాగించడం వలన బిడ్డకు డయేరియా రాదని, అంటువ్యాధులు రావని వివరించారు. పోతపాల వలన కలుగు నష్టాలను వివరించారు. పోతపాలలో కలుషితం ఎక్కువగా ఉండటం వలన తల్లిపాలు మాత్రమే బిడ్డకు సరైన ఆహారమని సూచించారు. సీడీపీఓ హైమావతి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన 1గంటలోపు బిడ్డకు ఇచ్చే ముర్రుపాలు ఎంతో పోషకాలు విలువలు కలిగిన ముర్రుపాలు బిడ్డకు మొట్టమొదటి టీకా అని తెలియజేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ శివ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేది నుండి 7వ తేది వరకు తల్లిపాల వారోత్సవాలు జరుపుకున్నామని, పిల్లలకు 6నెలల లోపు కేవలం తల్లిపాలు ఇప్పించడం వలన తల్లిపాలలో ఇమ్యునోగ్లోబిన్ ఉంటుందని, కావున పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని తెలిపారు. తల్లిపాలు బాగా జీర్ణమవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ సమస్యలపై సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదుల వెల్లువ



మదనపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త :
భూ సమస్యల పరిష్కరించాలంటూ సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌కు ప్రజలు వెల్లువలా అర్జీలు విన్నవించారు. డివిజన్ పరిధిలోని పలు మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై 145అర్జీలను విన్నవించడం జరిగింది. ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం వరకు అర్జీదారులు సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద క్యూలైన్‌లో నిలబడి అర్జీలు విన్నవించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు విన్నవించిన అర్జీల పట్ల విచారించి గడువులోపల పరిష్కారానికిచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆయా మండల తహశీల్దార్లకు ఈ అర్జీలను రెఫర్‌చేసి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు ఆధారాలతో కూడిన సమస్యలను విన్నవించాలని కోరారు.

## ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

నందలూరు,ఆగస్టు 5,ప్రభాతవార్త:



ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా నందలూరు మండలం,పాటూరు గ్రామ సచివాలయం పరిధిలోని ఎస్.టి కాలనీ అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులకు తల్లులకు అంగన్వాడీ టీచర్లకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి మండల వైద్యాధికారి డాక్టర్ శరత్ కమల్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా గర్భవతులు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని,బిడ్డ పుట్టిన వెంటనే అరగంట తర్వాత బిడ్డకు ముర్రుపాలను తాగించాలని,ముర్రునాల ప్రాముఖ్యత గురించి బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి న్యుమోనియా నివారణ,డయేరియా నివారణ మరియు తల్లులకు రొమ్ము క్యాన్సర్, గర్భక్యానసర్ రాదని తెలిపారు. అంగన్వాడీ కేంద్రము యందు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమము లో సెక్టార్ సూపర్వైజర్ పి.నాగలక్ష్మి మాట్లాడుతూ మురుపాలు పట్టించడం భారం అనుకోవద్దు అని పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు పట్టించాలి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాపించాలి తల్లికి అన్నిరకాల ఆహారం పెట్టాలి. ఆరు నెలల తరువాత పిల్లలకి తల్లిపాలతో పాటు అదనపు ఆహారం అందించాలి,బిడ్డకు 2 సంవత్సరాల పాటు తల్లిపాలు పట్టించాలి ముర్రు పాలు బిడ్డకి అమృతం వంటివి,తల్లిపాల ఆవ్యశ్యకతను తెలియజేయడానికి ఏటా తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు మొదటి వారంలో నిర్వహిస్తాము. అంన్వాడీ కేంద్రములో గర్భిణీలు బాలింతలకి స్థానిక వైద్య సిబ్బంది తల్లిపాల విశిష్టత తెలియజేస్తూ ర్యాలీ అవగాహన సదసులును నిర్వహించడం జరుగుతుంది తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి,సి హెచ్ ఓ వెంకట నారాయణ, మరియు అంగన్వాడి కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తైక్వాండోలో ద్వితీయ ఛాంపియన్ కడప జిల్లా



కడప కార్పొరేషన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:
ఈనెల 2, 3, 4 తేదీల్లో అనంతపురం జిల్లా తాడిపత్రిలోని బాలాజీ ఫంక్షన్ హాలులో రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఏపీలోని 13 జిల్లాల నుంచి 425 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలకు తైక్వాండో రాష్ట్ర అధ్యక్షులు అచ్యుత్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ వేణుగోపాలరావులు పాల్గొన్నారు. జిల్లా నుంచి 41 మంది క్రీడాకారులు పాల్గొని 7 బంగారు పతకాలు, 4 రజత పతకాలు, 5 కాంస్య పతకాలు సాధించి 107 పాయింట్లు సాధించి ద్వితీయ ఛాంపియన్‌గా నిలిచిందని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు. బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులు ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఆగ్రాలో సెప్టెంబరు 9, 10, 11 తేదీల్లో జరుగు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారు. గెలుపొందిన విద్యార్థులను జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ శివశంకర్‌రెడ్డి, కార్యదర్శి నాయబ్ రసూల్‌లు అభినందించారు. జాతీయ స్థాయికి ఎంపికైన సబ్ జూనియర్స్ విభాగంలో ఫాతిమా(16 కేజీలు), నదీష్ (21కేజీలు), వెంకట్ కళ్యాణ్ (23కేజీలు) క్యాడియట్ విభాగంలో అబ్దుల్ మజీద్(33కేజీలు), చరణ్(65 కేజీలు), ఖాన్ సారుహుల (41కేజీలు), లోక్షిత (55కేజీలు) ఎంపికైనారు. మేనేజర్లుగా ఉస్మాన్, సుభాష్, అమర్‌నాథ్, సాయి కిరణ్‌లు పాల్గొన్నారని జిల్లా సెక్రటరీ నాయబ్ రసూల్ తెలిపారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధించి కడప జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని ఆయన కోరారు.

## ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం - ఎమ్మెల్యే మాధవిరెడ్డి

కడప కార్పొరేషన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:



గత జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని, అవినీతి పాలన కొనసాగించారని కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి విమర్శించారు. తెదేపా అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. సోమవారం ఉదయం 10వ డివిజన్‌లో పర్యటించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడతారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ ఛైర్మన్ రాంప్రసాద్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ రాజగోపాల్‌రెడ్డి, టీడీపీ నేత మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, శంకర్, రమణ, అంజి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రక్త హీనతతో జబ్బులు తప్పవు



బద్వేలు, ఆగస్టు 5 ప్రభాతవార్త :
రక్తహీనత కారణంగా జబ్బులు వచ్చే అవకాశం ఉందని తొట్టిగారిపల్లె వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. మండలంలోని అనంతరాజపురం లోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విద్యార్థిని, విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడంతో పాటు పరిశుభ్ర తపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. గుడ్డు, పాలు, ఆకు కూరలు, మాంసాన్ని తప్పక తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు ఐరన్ మాత్రలను అందించడం జరిగింది. ప్రతి వారం విద్యార్థులకు ఐరన్ మా త్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ టి. ఆనంద్, సిహెచ్ ఓ శిరీష, ప్రధానోపాధ్యాయురలు భారతి, వైద్య సిబ్బంది, జనార్ధనరావు, స్వాతి, వాణి తదితరులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ పోటీలకు కన్నెమడుగు విద్యార్థులు ఎంపిక

తంబళ్లపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త:
తంబళ్లపల్లె మండలం కన్నెమడుగు జిల్లా పరిషత్ హైస్కూలుకు చెందిన ఐదు మంది విద్యార్థులు అన్నమయ్య జిల్లా స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపిక కావడం విశేషం. ఆదివారం పీలేరులోని భువన విద్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో కందిమండుగుకు చెందిన 9వ తరగతి విద్యార్థులు ప్రవీణ్, సుమిత్ర, పదో తరగతి విద్యార్థి మహేష్, సుబ్రమణ్యం స్టాండ్‌బైలుగా ఎంపికయ్యారు. వీరు ఈనెల 10, 11 తేదీల్లో చిత్తూరు జిల్లా వి.కోటలో జరిగే రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో జరిగే రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను హెడ్మాస్టర్ మదన్‌మోహన్, ఎంఈవోలు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## ఇంటింట సర్వేలో ఉపాధి హామీ సోషల్ ఆడిట్ బృందం

తంబళ్లపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో గత 5 రోజులుగా 21 పంచాయతీలలో ఎస్ఆర్పీ సుబ్బారావు సారథ్యంలో డీఆర్పీలు ముమ్మరంగా ఉపాధి హామీ కరవు పనులు, హౌసింగ్, పలు శాఖల అభివృద్ధి పనులు, సామాజిక పెన్షన్లు, సర్వేలో నిమగ్నమయ్యారు. ఉపాధి హామీ పనులు నిర్వహణపై ప్రతి పనిని కూలంకషంగా సర్వే జరిపి నివేదికలు సిద్ధం చేస్తున్నారు. అదే విధంగా హౌసింగ్ బిల్లుల చెల్లింపు, సామాజిక పెన్షన్ల పంపిణీ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల వారీగా జరిగిన అభివృద్ధి పనులను సైతం నిశితంగా పరిశీలిస్తున్నారు. సామాజిక సర్వే బృందం క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులతో ముఖాముఖి చర్చించి నిష్పక్షపాతంగా విచారణ జరుపుతున్నారు. వారికి ఎలాంటి సమస్య ఎదురైనా సంబంధిత ఏపీవో అంజనప్ప, ఈసీ రామన్న, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు సహకారంతో సామాజిక సర్వే ముమ్మరం చేస్తున్నారు. వీరికి స్థానిక వీఎస్ఏల తోపాటు ఉపాధి హామీ కూలీలు, లబ్ధిదారులు సహకరిస్తున్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

దువ్వూరు, ఆగస్టు 05, ప్రభాతవార్త:



మండలంలో రైతులు వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తాం అని మండల తహసీల్దర్ మధురవాణి అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సంధర్భంగా ఎక్కువ మంది రైతులు తమ భూములను ఆన్‌లైన్ చేయాలని, కొలతలు వేసి ఇవ్వాలని వినతిపత్రాలు అందజేశారు. వీటిన్నింటిని ఆయా సిబ్బందికి అందజేస్తామని, నివేదికల అనంతరం సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

## సమస్యల పరిష్కార వేదిక ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి


రాజంపేట అర్బన్, ఆగస్టు 05, ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను సత్వరమే పరిష్కరించాలని రాజంపేట కలెక్టర్ నిదియా దేవి ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు ఇచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు అన్ని శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని రాజంపేట సబ్ కలెక్టర్ సూచించారు. రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయ సభ భవణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ స్థాయి అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా పరిష్కార వేదికలో అర్జిల ద్వారా వారి సమస్యలను విన్నవించుకోవాలని కోరారు.

## గంగ రిజర్వాయర్‌కు చేరిక కృష్ణా జలాలు

దువ్వూరు, ఆగస్టు 05, ప్రభాతవార్త:



మండల పరిధిలోని తెలుగుగంగ ప్రాజెక్టులో భాగంగా చల్లబసాయిపల్లె వద్ద గల రిజర్వాయర్-1లో సోమవారం కృష్ణా జలాలు ప్రవేశించాయి. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా నిండటంతో అక్కడి నుండి నంద్యాల జిల్లాలోని వెలుగోడు ప్రాజెక్టుకు నీరు విడుదల చేశారు. వెలుగోడు ప్రాజెక్టులోకి కృష్ణా జలాలు చేరిన వెంటనే ఆ నీటిని వెలుగోడు ప్రాజెక్టు ద్వారా ఈ నెల 2వ తేదిన తెలుగుగంగ ప్రధాన కాలువకు విడుదల చేశారు. వెలుగోడు నుండి విడుదల చేసిన నీరు 98 కిలో మీటర్లు ప్రవహించి సోమవారం సాయంత్రానికి చల్లబసాయిపల్లె వద్ద గల ఎస్సార్-1 రిజర్వాయర్‌కు కృష్ణాజలాలు చేరడంతో ఈ ప్రాంతంలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఉదయం చింతల చెరువు వద్ద నీరు సుగాలి తాండ వద్ద గల కాకర్ల చెల వద్ద నుండి తెలుగుగంగ రిజర్వాయర్‌కు చేరడంతో సమీప గ్రామాల ప్రజలు నీటిని చూసేందుకు వెళ్లారు. ఎస్సార్ 1లో 0.14టీఎంసీలు నీరు ఉంది. ఇది పూర్తిగా నిండాలంటే 2.13టీఎంసీల నీరు అవసరం. ప్రస్తుతం కృష్ణ జలాలు రిజర్వాయర్‌లోకి రావడంతో 10రోజుల్లో నీరు నింపే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆళ్లగడ్డలోని ఓబుళం వద్ద తెలుగుగంగ ప్రధాన కాలువలో సుమారు 2600క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుందని తెలుగుగంగ అధికారులు తెలిపారు. ఎప్పటికప్పుడు కాలువలో ప్రవహిస్తున్న నీటిని తెలుగుగంగ ఈఈ, డీఈ, ఏఈలు పర్యవేక్షిస్తున్నారు. ఏదిఏమైన ఏదిఏమైనా ఈ ప్రాతంలో సకాలంలో వర్షాలు లేకపోవడంతో రైతులు, ప్రజలు సాగునీటి కొరకు అనేక ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం దువ్వూరు మండలంలోని కేసీ కెనాల్‌కు నీరు రావడం, అలాగే తెలుగుగంగ ప్రాజెక్టులోనికి నీరు రావడంతో భూగర్భ జలాలు పెరుగుతాయని దీంతో వ్యవసాయ పనులు ముమ్మరం అవుతాయి.

## నాట్యం పోటీల్లో రాజు హై స్కూల్ విధ్యార్థుల ప్రతిభ

రాజంపేట అర్బన్, ఆగస్టు 05, ప్రభాతవార్త:



రాజంపేట రాజు హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం తిరుపతిలో జరిగిన నాట్యం పోటీల్లో ప్రతిభ చాటారు. తిరుపతి శిల్పారామం వేదికగా శ్రీ వెంకటేశ్వర నాట్య మయూరి సంస్థ నాట్యం పోటీలను నిర్వహించింది. రాజు హైస్కూల్‌కు చెందిన విధ్యార్థులు టీ. ఈషా రాయల్, సి.త్రివిధ, టి.జస్వీ రాయల్, టి.మనుశ్రీత, కె.అరుష్, యస్మిత, మహన్యలు అధ్భుత నాట్య ప్రదర్శనతో అవార్డులు పొందారు. సోమవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో అవార్డులు పొందిన విధ్యార్థులకు సీఈఓ రఘురామరాజు, కోఆర్డినేటర్ హాబీబ్ ప్రశంస పత్రాలను, మెమెంటోలను అందజేశారు. చదువుతో పాటు విద్యార్థులు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడ ప్రతిభ చాటినట్లు అయితే బాగుంటుందని మంచి భవిష్యత్తు ఉంటుందని సిఇఓ రఘురామరాజు అన్నారు.

## కడప నగర వాసుల అర్జీలను తక్షణమే పరిష్కరిస్తాం





కడప కార్పొరేషన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం కడప నగరపాలక సంస్థలో వీడియో కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖాధిపతులు, నగరపాలక సిబ్బందితో కలిసి అడిషనల్ కమిషనర్ కె.రాకేష్ చంద్ర, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. చంద్రశేఖర్, ఎస్ఈ రత్నాల రాజులు నిర్వహించారు. వచ్చిన అర్జీలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కడప నగరవాసులకు సంబంధించిన 25 అర్జీలను తక్షణమే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటరామిరెడ్డి, సిటీ ప్లానింగ్ ఆఫీసర్ సూరజ్‌కుమార్, ఏసీపీ నాగేంద్ర, ఈఈలు నారాయణస్వామి, ధనలక్ష్మీ, డీఈఈలు కరీముల్లా ఖాన్, రాజేష్, వేణుగోపాల్, లక్ష్మీనరసింహా, కిరణ్, ఏఈలు మణిగోపాల్‌రెడ్డి, అంజలి కుమార్, ప్రతాప్‌రెడ్డి, నాగార్జున, శ్రీకాంత్, చంద్రశేఖర్, పవన్‌కుమార్, బవన్‌కుమార్, స్వరూప, దిల్షాద్, నిరూపమా, రెవెన్యూ ఆఫీసర్‌లు విజయభాస్కర్ గౌడ్, కన్నయ్య, హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్‌కుమార్, సూపరింటెండెంట్‌లు గుర్రప్ప, రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్లు రవిబాబు, అబ్దుల్ గఫార్, అమానుల్లా, పారిశుధ్య అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించాలని ఎమ్మెల్యే దాసరి సుధమ్మకు వినతి

కడప కార్పొరేషన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:



జై భీమ్ మాల మహాసేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించాలని ఎస్సీ వర్గీకరణ వలన మాలలకు కలిగే నష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని న్యాయ పోరాటంలో భాగస్వామ్యం కావాలని బద్వేలు ఎమ్మెల్యే దాసరి సుధమ్మను కోరారు. ఈ సందర్భంగా పల్లెకొండు సంపత్ మాట్లాడుతూ వర్గీకరణ అనేది పూర్తిగా రాజ్యాంగ విరుఉద్ధమన్నారు. రాష్ట్రంలో ఎస్సీ జాబితాలో ఉన్న 56 ఉప కులాలను దేశంలో ఉప కులాలు 1126 వీటిని కేవలం రాజకీయ ప్రాధాన్యతతో విడదీయాలనుకోవడం దారుణమన్నారు. ఎస్సీలకు ఉన్న 15 శాతం రిజర్వేషన్‌లో 11 శాతం మాత్రమే అములులో ఉందని ప్రస్తుత జనాభా పెరిగింది కావున ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని పెంచాల్సింది పోయి ఎస్సీల మధ్య చిచ్చు పెట్టడానికి ఈ తీర్పు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ మాల మహాసేన ప్రతినిధులు శ్యాంసన్, జార్జీ, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



రాజంపేట, ఆగస్టు 05, ప్రభాతవవార్త :
ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాజంపేట సబ్ కలెక్టర్ నిధియా దేవి సూచించారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేధికలో భాగంగా సోమవారం ప్రజా పరిష్కార వేధిక రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయ సబాభవనంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు ప్రతి సోమవారం వచ్చే అర్జీలను శ్వీకరించి తక్షణం వాటి పరిష్కార మార్గాలను ప్రజలకు సూపించాలని ఆమె ఆదేశించారు. ఈ సోమవారం వచ్చిన ప్రజా సమస్యలు వచ్చే సోమవారం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించబడాలని అధికారులను ఆదేశించారు. ఇదే విదంగానే రాజంపేట రెవెన్యూ డివిజన్ లోని ప్రజలు వారికున్న సమస్యలను అర్జీల ద్వారా అధికారులకు అందజేసి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి డవవజన్ స్థాయి అన్ని శాఖల అధికారులు హజరయ్యారు.

## జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

ప్రొద్దుటూరు, ఆగస్టు 05, ప్రభాతవార్త:
అనంతపురం జిల్లా తాడిపత్రిలో న్యూ ఆంధ్రప్రదేష్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 5 సోమవారం 12వ సబ్ జూనియర్, 7వ కేడేట్ రాష్ట్ర స్థాయి పోటీలకు మన ప్రొద్దుటూరు పట్టణం నుండి మైస్పేస్ తైక్వాండో క్లబ్ క్రీడాకారులు సుమారు 9మంది పాల్గొన్నారు. సబ్ జూనియర్ అండర్ 20కేజీల విభాగంలో వి.ఫాతిమా బంగారు పతకం, అలాగే కేడెట్ విభాగంలో హస్సేన్ కాంస్య పతకం, అలాగే కేడెట్ బాలికల అండర్ 41 విభాగంలో ఖాన్సారుహూళ్లా బంగారు పతకం, బాలుర విభాగంలో షణ్ముఖ రజక పధకం, ఖిజర్, మూసలు కాంస్య పతకాలు సాధించారని మాస్టర్ సలీం తెలిపారు. బంగారు పధకాలు సాధించిన ఫాతిమా, ఖాన్స రుహుల్లలు వచ్చే నెల జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. మంచి ప్రాక్టీసు ఇచ్చిన ఇన్స్ట్రకర్ ఇస్మాయిల్, తస్లీమా, సాయికళ్యాన్‌లను మాస్టర్ సలీం, మాష్టర్ బాషలు అభినందించారు.

